క్లుప్తంగా

ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకోండి



మాట్లాడుతున్న అసిస్టెంట్ డైరెక్టర్ రసూల్

కళ్యాణదుర్గం రూరల్: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను హిజ్రాలు సద్వినియోగం చేసుకోవలని అసిస్టెంట్ డైరెక్టర్ అబ్దుల్ రసూల్ సూచించారు. గురువారం స్థానిక అగ్రికల్చర్ కార్యలయంలో హిజ్రాలకు సమావేశం ఏర్పాటు చేశారు. కళ్యాణదుర్గం పరిసర ప్రాంతాలల్లోని హిజ్రాలు హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, పింఛన్ తదితర సౌకర్యాల గురించి హిజ్రాలకు అధికారులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్డీఓ రాణి సుస్మిత, సివిల్ సప్లయ్ డిప్యూటీ తహసీల్దార్ సుబ్రమణ్యం పాల్గొన్నారు.

జగన్‌ను మరోసారి సీఎంను చేసుకుందాం

రాయదుర్గంటౌన్: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటికీ చేర్చి వచ్చే ఎన్నికల్లో మరోసారి జగనన్నను సీఎంగా చేసే బాధ్యత వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా కన్వీనర్లదే అని నియోజకవర్గ సమన్వయకర్త తనయుడు, యువనేత మెట్టు విశ్వనాథరెడ్డి సూచించారు. గురువారం మెట్టు గోవిందరెడ్డి నివాసంలో నియోజకవర్గంలోని వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా మిత్రులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ప్రజలను మళ్లీ మోసం చేసేందుకు ప్రతిపక్ష టీడీపీ, ఎల్లో మీడియా ప్రభుత్వంపై, జగనన్నపై దుష్ప్రచారానికి తెరతీసిందన్నారు. వీటన్నింటిని తిప్పికొట్టాల్సిన బాధ్యత వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా యోధులపై ఉందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్లు, మండల కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విధులకు హాజరైన అంగన్‌వాడీ సిబ్బంది



మాయదార్లపల్లిలో బాలమృతం పంపిణీ చేస్తున్న వైస్ ఎంపీపీ, సర్పంచ్

కుందుర్పి: మండలంలోని వడ్డీపాళ్యం-2 మాయదార్లపల్లి అంగన్‌వాడీ సిబ్బంది విధులకు హాజరయ్యారు. సమస్యలు పరిష్కరించాలని 36 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ సిబ్బంది సమ్మె చేస్తుండడం తెలిసిందే. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని తాము విధుల్లో చేరినట్లు వడ్డీపాళ్యం కార్యకర్త సరోజ, మాయదార్లపల్లి వర్కర్ బోయ సుమ తెలిపారు.

హోంగార్డుకు ఆర్థిక సాయం



హోంగార్డు జయసింహకు నగదును అందజేస్తున్న ఎస్‌ఐ, సిబ్బంది

కూడేరు: మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్‌లో పని చేస్తున్న హోంగార్డు జయసింహ రెండు రోజులు క్రితం గుండె నొప్పి రావడంతో అనంతపురంలోని సవేరా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎస్‌ఐ సత్యనారాయణ , సిబ్బంది గురువారం ఆస్పత్రికి వెళ్లి అతడిని పరామర్శించారు. ఈ సందర్భంగా అతడికి రూ.30 వేలు నగదును అందజేశారు. అధైర్య పడవద్దని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

కేంద్ర మంత్రికి వినతి



కేంద్ర మంత్రికి సమస్యలు వివరిస్తున్న ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దన్న

బెళుగుప్ప: తిరుపతి పట్టణంలోని పద్మావతి మహిళా విశ్వ విద్యాలయంలో గురువారం నిర్వహించిన హెల్త్ విలేజ్ వర్క్ షాప్ కార్యక్రమానికి ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దన్న పాల్గొని కేంద్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ మంత్రి కపిల్ మోరేశ్వర్ పాటిల్‌కు వినతి పత్రం అందజేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పంచాయతీరాజ్ శాఖలో సమూల మార్పులు తీసుకువచ్చారన్నారన్నారు. అభివృద్ధిలో దూసుకుపోతున్న రాష్ట్రానికి మరింత తోడ్పాటును అందించాలని కేంద్ర మంత్రిని కోరారు. డ్రైనేజీలు, సీసీరోడ్లు, క్లీన్ అండ్ గ్రీన్ వ్యవస్థలకు మరిన్ని నిధులను కేటాయించి సహకరించాలని ఆయన కోరారు.

సంక్షేమాన్ని ప్రజలకు తెలియజేయండి



మాట్లాడుతున్న సమన్వయకర్త, ఎంపీ తలారి రంగయ్య



తారు రోడ్డు నిర్మాణంపై అధికారులతో చర్చిస్తున్న ఎంపీ రంగయ్య

- సీఎం జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందాం
- సమన్వయకర్త, ఎంపీ రంగయ్య

కళ్యాణదుర్గం రూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేసిన సంక్షేమాన్ని ప్రజలకు తెలియజేయాలని కళ్యాణదుర్గం సమన్వయకర్త, ఎంపీ తలారి రంగయ్య సూచించారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గురువారం కౌన్సిలర్లు, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ..... ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందజేస్తున్నారన్నారు. పార్టీ బూత్ లెవెల్ స్థాయి నుంచి పటిష్టంగా ఉండాలన్నారు. ప్రజల్లో ఉన్నవాళ్ళు మాత్రమే నిజమైన నాయకులవుతారన్నారు. ప్రజలు ఎన్నో ఆశలతో నాయకులుగా మనల్ని ఎన్నుకున్నారని, వారి నమ్మకాన్ని మనం నిలుపుకోవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో జగనన్నని మళ్లీ సీఎం చేసుకోవాలన్నారు. టీడీపీకి రానున్న ఎన్నికలే చివరి ఎన్నికలవుతాయన్నారు. మున్సిపాలిటిలో సమస్యను త్వరలోనే పరిష్కరిస్తానన్నారు. అనంతరం ఒక్కో నాయకులు, కార్యకర్తలను ఆప్యాయంగా పలకరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకులు తిప్పేస్వామి, మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్, ఎంపీపీ మారతమ్మ, జెడ్పీటీసీ బొమ్మన్న, పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, మండల కన్వీనర్ సర్వోత్తం, పట్టణ జేసీఎస్ కన్వీనర్ అర్చన, మండల జేసీఎస్ కన్వీనర్ ఆంజనేయులు, కురుబ సంఘం తాలుకా అధ్యక్షుడు దొణస్వామి, కో-ఆప్షన్ మెంబర్ అఫ్జల్, రాష్ట్ర విద్యార్థి విభాగ కార్యదర్శి షేక్ష, మార్కెట్ యార్డ్ మాజీ చైర్‌పర్సన్ బిక్కి నాగలక్ష్మి, కౌన్సిలర్లు , సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధే లక్ష్యం

అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యమని కళ్యాణదుర్గం సమన్వయకర్త ఎంపీ తలారి రంగయ్య అన్నారు. కళ్యాణదుర్గం మండలం మానిరేవు పంచాయతీలో నుసికోట్టల గ్రామం నుంచి ఆత్మకూరుకు వెళ్లే రహదారిని గురువారం ఆయన పరిశీలించారు. ఆరు కిలోమీటర్లు తారు రోడ్డు ఏర్పాటు కోసం జిల్లా అధికారులతో చర్చించి రూ.1.45 కోట్ల నిధులను మంజూరు చేశారు. రోడ్డు నిర్మాణం పూర్తి అయితే సుమారుగా 10 గ్రామాలకు రోడ్డు సమస్య ఉండదన్నారు. సమస్యను తెలిసిన వెంటనే పరిష్కరించిన ఎంపీకి మానిరేవు పంచాయతీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మానిరేవు సర్పంచ్ జోగిరెడ్డి, ఎంపీటీసీ ఓబులపతి, నాయకులు, బబులపతి రెడ్డి, కె.చంద్రశేఖర్ రెడ్డి, బాలస్వామిరెడ్డి, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల అభ్యున్నతికి పెద్దపీట



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి



ఆత్మీయ సమ్మేళన సభకు హాజరైన గిరిజన నేతలు

ఉరవకొండ: గిరిజనుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. గురువారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గిరిజనుల ఆత్మీయ సమ్మేళన సభ నిర్వహించారు. సభకు పార్టీ యువజన విభాగం రాయలసీమ జోనల్ ఇంచార్జ్ వై.ప్రణయ్‌రెడ్డి, టీటీడీ బోర్డు సభ్యుడు అశ్వర్థనాయక్, రాయదుర్గం మార్కెట్‌యార్డు చైర్మన్ భోజరాజునాయక్, జీవీఎస్ఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు శివశంకర్‌నాయక్, వజ్రకరూర్ ఎంపీపీ దేవిబాయి, గిరిజన విభాగం సీనియర్ నాయకుడు గోవిందునాయక్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అత్యధిక ప్రాధాన్యత కల్పించి, వారి అభ్యున్నతికి పాటుపడ్డారన్నారు. ముఖ్యంగా గిరిజనుల కోసం గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడంతో పాటు వారికి సంక్షేమ పథకాలు అమలు చేసి ఆర్థికంగా మరింత బలోపేతం అయ్యేలా చేశారన్నారు. ప్రణయ్‌రెడ్డి మాట్లాడుతూ గిరిజనుల అభ్యున్నతి కోసం పాటుపడిన సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి రాబోవు ఎన్నికల్లో గిరిజనులు అండగా ఉండాలన్నారు. అశ్వర్థనాయక్ మాట్లాడుతూ గిరిజన కులానికి చెందిన తనకు సీఎం వైఎస్ జగన్ ఎంతో ప్రతిష్టాత్మకమైన టీటీడీ బోర్డులో సభ్యుడిని చేసి గిరిజన జాతిమొత్తం గర్వపడేలా చేశారన్నారు. భోజరాజునాయక్ మాట్లాడుతూ గిరిజనులకు అనేక నామినేటెడ్ పదువులివ్వడమే కాకుండా వారు సాగు భూములకు సాగుహక్కు కల్పించారన్నారు. వజ్రకరూరు ఎంపీపీ మాట్లాడుతూ నియోజకవర్గంలో గిరిజనుల కోసం సమన్వయకర్త విశ్వేశ్వరరెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. వందలాది మందికి సాగుహక్కు పత్రాలు వచ్చేలా పోరాడారన్నారు. కార్యక్రమంలో పార్టీ గిరిజన విభాగం నాయకులు సర్పంచ్ కొర్రాశి వాజీనాయక్, సామా, ప్రసాద్, నాగరాజు, శీనానాయక్, చంద్రమౌళినాయక్ పాల్గొన్నారు.

ఐటీ విభాగం పాత్ర ఎంతో కీలకం



జగన్ ఆర్మీ పోస్టర్లు విడుదల చేస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ: రాష్ట్ర ప్రభుత్వం పేదలు, బడుగు, బలహీన వర్గాల కోసం అమలు చేస్తున్న పథకాలను విస్తృతంగా ప్రచారం చేస్తు ప్రతిపక్ష పార్టీలు తప్పుడు ఆరోపణలకు కౌంటర్ ఇస్తూ పార్టీ బలోపేతంలో ఐటీ వింగ్ కీలకపాత్ర పోషిస్తుందని మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. గురువారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయ ఆవరణలో జగన్ ఐటీ ఆర్మీ పోస్టర్లును ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డితో కలసి ఆయన విడుదల చేశారు. వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జగన్ ఆర్మీ యాప్‌లో పేర్లు నమోదు చేసుకోని ప్రభుత్వానికి మద్దతు పలకాలన్నారు. కార్యక్రమంలో ఐటీ విభాగం నాయకుడు జ్ఞానేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

'సామాజిక సమత' సభ జయప్రదం చేద్దాం

రాయదుర్గంటౌన్: విజయవాడలో నిర్వహించే సామాజిక సమతా సంకల్ప సభను జయప్రదం చేద్దామని వక్తలు పిలుపునిచ్చారు. రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ ఆకాంక్ష, ఆశయాలకు అనుగుణంగా దళిత, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న ఏకైక నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప అన్నారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విజయవాడలోని స్వరాజ్య మైదానంలో 206 అడుగుల అంబేడ్కర్ విగ్రహం(సామాజిక మహా శిల్పం) ఆవిష్కరణతోపాటు సామాజిక సమతా సంకల్ప సభ, స్మృతి వనాన్ని సీఎం వైఎస్ జగన్ ప్రారంభిస్తున్న వేళ గురువారం రాయదుర్గం పట్టణంలోని వినాయక సర్కిల్ ప్రజాప్రతినిధులు, అధికారులు, సచివాలయాల సిబ్బంది, ప్రజలు మానవహారం ప్రదర్శించి మద్దతు ప్రకటించారు. అంబేడ్కర్ చిత్రపటానికి మున్సిపల్ చైర్‌పర్సన్ శిల్ప, కమిషనర్ దివాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు పూలమాలలతో నివాళులర్పించారు. చైర్‌పర్సన్ శిల్ప, కమిషనర్ దివాకర్‌రెడ్డి మాట్లాడుతూ సంకల్ప సభ, విగ్రహావిష్కరణ కార్యక్రమాలకు ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ కిశోర్, ఈశ్వర్, వార్డు ఇన్‌చార్జ్‌లు పొరాళ్ల శివకుమార్, గోల్డ్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.



రాయదుర్గంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న చైర్‌పర్సన్ శిల్ప, కమిషనర్ దివాకర్‌రెడ్డి



శెట్టూరులో మానవహారం నిర్వహిస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు

శెట్టూరు: మండల కేంద్రంలో గురువారం సామాజిక సమతా సంకల్పం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహం వద్ద మానవహారం నిర్వహించారు. విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. జెడ్పీటీసీ మంజునాథ, మండల మాజీ కన్వీనర్ సోమనాథరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి 206 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీఓ రఘురామరావు, ఎంఈఓ శ్రీధర్, నాయకులు పోస్ట్ రామకృష్ణ, దొడ్ల తిప్పేస్వామి, ఎమ్మెస్ రాయుడు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

కణేకల్లు: విజయవాడలో 206 అడుగుల ఎత్తుతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్న నేపథ్యంలో గురువారం ఆ సామాజిక వర్గానికి చెందిన సర్పంచులు, ప్రతినిధులు, అధికారులు కణేకల్లులో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ సభ్యుడు పాటిల్ నాగిరెడ్డి, కణేకల్లు సర్పంచు నిర్మల, యర్రగుంట సర్పంచు వన్నూరమ్మ, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఈఓఆర్డీ గూడెన్న, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, సర్పంచులు ఫణీంద్ర, కళేకుర్తి భాస్కర్ రెడ్డి, సొల్లాపురం భాస్కర్‌రెడ్డి, హనుమంతప్ప, నాయకులు డాక్టర్ సోమన్న, పాటిల్ బ్రహ్మానందరెడ్డి, ఎంపీటీసీలు మారుతమ్మ, మారెన్న, కో ఆప్షన్ సభ్యులు సర్మస్ తదితరులు పాల్గొన్నారు.

విడపనకల్లు: మండల కేంద్రంలో అంబేడ్కర్ విగ్రహానికి ప్రజాప్రతినిధులు, అధికారులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. విజయవాడలో శుక్రవారం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం ఆవిష్కరిస్తున్న సందర్భంగా మండల కేంద్రంలో ప్రజా ప్రతినిధులు,అధికారులు అంబేడ్కర్‌కు ఘనంగా నివాళలర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ కరణం పుష్పావతి, జెడ్పీటీసీ హనుమంతు వైఎస్సార్‌సీపీ నాయకుడు భీంరెడ్డి, సీపీఐ నాయకుడు చెంద్రాయుడు, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఈఓఆర్డీ సత్యబాబు, పంచాయితీ కార్యదర్శులు రమ్య, బాషా, సురేష్, ఎంపీటీసీ తిమ్మరాజు, నాయకులు కేశన్న, సునీల్‌రెడ్డి, అబ్బాస్, కో ఆప్షన్ సభ్యులు లతీఫ్, చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు.



కణేకల్లులో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



విడపనకల్లులో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

క్రీడాకారులకు సామగ్రి పంపిణీ



కూడేరు: క్రీడాకారులకు సామగ్రి అందజేసిన ఎంపీడీఓ నాగభూషణరెడ్డి



విడపనకల్లు: కిట్లు పంపిణీ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

కూడేరు: నియోజకవర్గ స్థాయిలో ఈ నెల 24 నుంచి 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా టోర్నీ ప్రారంభం కానుంది. పోటీల్లో పాల్గొనే క్రికెటర్లకు, కబడ్డీ, బ్యాడ్మింటన్, కబడ్డీ ఆడే ఆటగాళ్లకు ప్రభుత్వం క్రీడా సామగ్రిని సరఫరా చేసింది. గురువారం ఎంపీడీఓ నాగభూషణరెడ్డి క్రీడాకారులకు సామగ్రిని అందజేశారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో విజయం సాధించి మండలానికి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రఘు, ప్రశాంత్, పరమేష్, వైఎస్సార్ సీపీ నేతలు పాల్గొన్నారు.

విడపనకల్లు: ఆడుదాం ఆంధ్ర మండల స్థాయిలో నిర్వహించి ఆటల పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లుకు కిట్లను ఎంపీపీ కరణం పుష్పావతి, జెడ్పీటీసీ హనుమంతు పంపిణీ చేశారు.మండల కేంద్రంలో గురువారం ఎంపిపిడీఓ కార్యలయ ఆవరణలో మండలస్థాయి విజేతలకు కిట్లు పంపిణీ చేసి అభినందించారు. నియోజకవర్గంలో ప్రతిభ చాటి జిల్లా స్థాయి చేరుకోవాలని క్రీడాకారులకు సూచించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ సత్యబాబు, సర్పంచులు జయసింహ, కోఆప్షన్ సభ్యుడు లతీఫ్, నాయకులు భీంరెడ్డి, కురుబ దేవరాజు, రాజశేఖర్, దేవేంద్ర, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు తరలిన నాయకులు



కళ్యాణదుర్గంలో బస్సులను ప్రారంభిస్తున్న సమన్వయకర్త, ఎంపీ తలారి రంగయ్య



రాయదుర్గంలో బస్సులను ప్రారంభించిన మెట్టు విశ్వనాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ నేతలు

కళ్యాణదుర్గం రూరల్/రాయదుర్గం టౌన్/బొమ్మనహాళ్/గుమ్మఘట్ట/బెళుగుప్ప: విజయవాడలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి శుక్రవారం ఆవిష్కరించనున్న సామాజిక న్యాయ మహా శిల్పం 206 అడుగుల అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి కళ్యాణదుర్గం నియోజకవర్గం నుంచి బయలుదేరిన బస్సులను ఎంపీ, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి సాధ్యమన్నారు. అలాగే రాయదుర్గం నియోజకవర్గం నుంచి ఆరు బస్సుల్లో కుల మతాలకు అతీతంగా జనం తరలివెళ్లారు. గురువారం సాయంత్రం ఆర్అండ్‌బీ అతిథి గృహం వద్ద నుంచి బస్సుల్లో విజయవాడకు వెళ్లారు. ఐదు మండలాల నుంచి విచ్చేసిన వైఎస్సార్‌సీపీ మండల నాయకులు, స్థానికంగా మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి, ఎంపీడీఓ కొండన్న హాజరు కాగా నియోజకవర్గ సమన్వయ కర్త మెట్టు గోవిందరెడ్డి తనయుడు, యువనేత మెట్టు విశ్వనాథ్‌రెడ్డి జెండా ఊపి బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు కేశవరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, తాళ్లకెర వీరభద్రారెడ్డి, కాంతారెడ్డి, బీటీపీ గోవిందు, మురళి, మున్సిపల్ వైస్ చైర్మన్ వలిబాషా, మైనారిటీ విభాగం నాయకుడు గోల్డ్ ఇస్మాయిల్, పొరాళ్ల శివకుమార్, గౌని శ్రీరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. బొమ్మనహాల్‌లో బస్సులను వైఎస్సార్‌సీపీ మండల మాజీ కన్వీనర్ ఈశ్వరరెడ్డి, సీనియర్ నాయకుడు ఎంసీహెచ్ రాజ్‌కుమార్, సర్పంచ్ ముక్కన్న, దళిత సంఘాల నాయకులు బస్సులను ప్రారంభించారు. అదేవిధంగా బెళుగుప్ప మండల కేంద్రంలో బస్సులను పార్టీ మండల కన్వీనర్ మచ్చన్న, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాస్ జెండాను ఊపి ప్రారంభించారు. ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బండారు మోహన్, మండల ఎస్సీ సెల్ కమిటీ అధ్యక్షుడు వీరాంజి, ప్రధాన కార్యదర్శి నరేంద్ర తదితరులు విజయవాడకు తరలివెళ్లారు. అలాగే గుమ్మఘట్ట నుంచి 60 మంది నాయకులు సీఎం జగన్‌కు జేజేలు పలుకుతూ విజయవాడుకు బస్సులో బయలుదేరారు.



బొమ్మనహాళ్ మండలం ఉద్దేహాళ్ నుంచి విజయవాడకు బయలుదేరుతున్న నాయకులు



బెళుగుప్పలో బస్సును ప్రారంభిస్తున్న పార్టీ మండల కన్వీనర్ మచ్చన్న, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాస్

కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఉరవకొండ: మద్దతు ధరతో కందుల కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు పౌరసరఫరాల శాఖ డీఎం రవీంద్ర పిలుపునిచ్చారు. ఉరవకొండలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఏడీఏ పద్మజ, ఏఓ శుభకర్‌తో కలసి ఆయన ప్రారంభించారు. విక్రయానికి రైతులు తీసుకువచ్చి ఆరబోసిన కందులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రస్తుతం రూ.9,314 ధరతో ప్రభుత్వం కందులను కొనుగోలు చేస్తోందన్నారు. కందుల విక్రయానికి ముందుగా ఆర్‌బీకేల్లో పేర్లను నమోదు చేసుకున్న రైతులకే తొలి ప్రాధాన్యతనిస్తామన్నారు. 12 శాతం తేమ ఉంటూ ఎలాంటి పుల్లలు, తరుగులు ఉండరాదన్నారు. సరుకు తీసుకున్న ఆరు రోజుల్లో నగదు నేరుగా రైతుల ఖాతాల్లో జమ అవుతుందన్నారు. కార్యక్రమంలో ఉరవకొండ పీఎసీఎస్ సీఈఓ గౌస్, జూనియర్ అసిస్టెంట్ దినేష్, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం





కూడేరు, బ్రహ్మసముద్రంలో మాట్లాడుతున్న ఎంపీపీలు నారాయణరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి

కళ్యాణదుర్గం రూరల్/గుమ్మఘట్ట/కణేకల్లు/శెట్టూరు/కూడేరు/బ్రహ్మసముద్రం/వజ్రకరూరు: గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే మందస్తు ప్రణాళిక అవసరమని ఎంపీడీఓ సాలమాన్ సూచించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని సచివాలయ సిబ్బందికి 2024-25 బడ్జెట్ ఉపయోగించుకోవడంపై రెండు రోజుల పాటు శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ పంచాయతీల్లోని నిధులను సక్రమంగా వినియోగించుకుని గ్రామాభివృద్ధికి తోడ్పడాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ బాలాజీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. గుమ్మఘట్ట ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎంపీడీఓ నరసింహమూర్తి, ఈఓఆర్డీ సురేశ్‌బాబు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. కణేకల్లులో నిర్వహిచిన సమావేశంలో ఎంపీడీఓ శ్రీనివాసులు, ఈఓఆర్డీ గూడెన్న, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. శెట్టూరులో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రఘురామారావు, ఏఓ ఓబులేసు, ఎంఈఓ శ్రీధర్, సర్పంచ్, ఉప సర్పంచ్, ఎంపీటీసీలు, డిజిటల్, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఎంటీలు, డీడీఓలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే కూడేరులో నిర్వహించిన సమావేశంలో ఎంపీపీ నారాయణరెడ్డి, ఎంపీడీఓ నాగభూషణరెడ్డి, వైస్ ఎంపీపీ సుబ్బమ్మ, ఈఓఆర్డీ లక్ష్మీనరసమ్మ, ఎంఈఓ చంద్రశేఖర్ , మత్స్యశాఖ అధికారి రామాంజనేయులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. బ్రహ్మసముద్రంలో ఎంపీపీ చంద్రశేకర్ రెడ్డి, ఎంపీడీఓ దాసానాయక్ , ఈఓఆర్డీ వెంకటనాయుడు, పీఓ అవినాష్ , సర్పంచులు ఆదినారాయణ రెడ్డి, శెట్టిగారి మంజునాథ్, పంచాయితీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. వజ్రకరూరులో ఎంపీడీఓ విజయలలిత, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సుశీలమ్మ, ఈఓఆర్డీ సదాశివ, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నేటి నుంచి కులగణన సర్వే

రాయదుర్గంటౌన్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కులగణన సర్వేకు నియోజకవర్గవ్యాప్తంగా ఐదు మండలాల్లోనూ శుక్రవారం నుంచి అధికారులు నాంది పలకనున్నారు. ఇందులో భాగంగా రాయదుర్గం పురపాలక సంఘం 18 సచివాలయాల పరిధిలోని 32 వార్డుల్లో శుక్రవారం నుంచి కులగణన ప్రారంభం కానున్నట్లు మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలోని వలంటీర్లు, ఉద్యోగులు ఉమ్మడిగా వారి పరిధిలోని ఇళ్లకు వెళ్లి ఆన్‌లైన్ విధానంలో పారదర్శకంగా సర్వే చేపట్టనున్నారు. ఈ ప్రక్రియ పది రోజుల పాటు నిరంతరాయంగా కొనసాగనుంది. నమోదు తరువాత ఆ కుటుంబంలో ఒక వ్యక్తి నుంచి ఆధార్‌తో కూడిన ఈ కేవైసీ తీసుకోనున్నట్లు కమిషనర్ తెలిపారు. సర్వేకు ప్రజలు సహకరించాలన్నారు.

వాల్మీకి ఉద్యోగ సంక్షేమ సంఘం కార్యవర్గం ఎన్నిక

కళ్యాణదుర్గం రూరల్: స్థానిక జోతిర్మయి కళాశాలలో గురువారం కళ్యాణదుర్గం తాలూకా వాల్మీకి ఉద్యోగ సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహంచారు. ఈ సందర్భంగా తాలూకా వాల్మీకి ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా బోయ ఎర్రిస్వామి, గౌరవ సలహాదారులుగా బుటారి వెంకటేశులు, జ్యోతిర్మయి రాము, రామప్ప, అధ్యక్షుడిగా తలారి గులగాని, ప్రచార కార్యదర్శిగా బోయ నారాయణ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా బోయ వీరభద్ర, కోశాధికారిగా సాకే వన్నూరుస్వామిని ఎన్నుకున్నారు. వారు మాట్లాడూతూ వాల్మీకి జాతి అభ్యున్నతికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వాల్మీకి ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

వలంటీర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

రాయదుర్గంటౌన్: రాయదుర్గం పురపాలక సంఘం సచివాలయాల పరిధిలోని వివిధ వార్డుల్లో ఖాళీగా ఉన్న ఎనిమిది వలంటీర్ పోస్టులకు ఆసక్తి గల యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని 2, 6, 8, 9, 12, 15వ సచివాలయాల పరిధిలోని 4, 10, 14, 21, 27 వార్డుల్లో ఎనిమిది పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఆన్‌లైన్ ద్వారా ఈ నెల 24వ తేదీ వరకూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరింత సమాచారం కోసం మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.